మన మీ..
వార్త
ప్రతి అక్షరం... ప్రజల కోసం
TGBIL/25/A0512
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం
గురువారం
20 ఆగస్టు 2026
పేజీలు : 4
@mvaartanews
www.mivaartanews.com


# అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి ఇళ్ల స్థలం ఇస్తాం.





**- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.**

**- పల్లెగూడెం గ్రామ పంచాయతీ నూతన భవనాన్ని ప్రారంభించిన మంత్రి.**

**ఖమ్మం ఆగస్టు 19 మీ వార్త ప్రతినిధి:**
అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇళ్ల స్థలాలు ఇవ్వనున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. బుధవారం ఖమ్మం రూరల్ మండలం పల్లెగూడెం లో రూ. 20 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని మంత్రి, జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పల్లెగూడెంలోని ప్రభుత్వ, అసైన్డ్ భూములను గ్రామంలోని అర్హులైన నిరుపేద కుటుంబాలకు ఇళ్ల స్థలాలుగా కేటాయించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ భూముల ఆక్రమణలో ఉంటే, క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ జరిపి, ఆక్రమణలను గుర్తించిన వెంటనే ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవాలని మంత్రి అన్నారు. ప్రతి అర్హుడికీ సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అందుకోసమే భూములను సమీకరించి ఇళ్ల స్థలాలు అందిస్తామని తెలిపారు. పల్లెగూడెం రూ. 61.76 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు మంత్రి అన్నారు. గ్రామంలో ఇప్పటికే రూ.50 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం పూర్తయిందని, గొల్లగూడెం నుంచి పల్లెగూడెం వరకు ఎన్ఎస్పీ కాల్వ గట్టుపై రూ. 5.80 కోట్లతో మోడల్ సీసీ రోడ్డు పనులు శరవేగంగా సాగుతున్నాయని తెలిపారు. పల్లెగూడెం నుంచి మంగళగూడెం వరకు రూ.55 కోట్లతో చేపట్టే బీటీ రోడ్డు నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయనున్నట్లు చెప్పారు. రూ.20 లక్షల వ్యయంతో పంచాయతీ కార్యాలయ భవనాన్ని కేవలం రెండు నెలల వ్యవధిలోనే నాణ్యతతో పూర్తి చేయడం పట్ల స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులను మంత్రి అభినందించారు. గ్రామస్థుల విజ్ఞప్తి మేరకు రూ.12 లక్షలతో నూతన అంగన్‌వాడీ భవనాన్ని కూడా తక్షణమే మంజూరు చేస్తున్నట్లు మంత్రి ప్రకటించారు. అర్హులైన వయోవృద్ధులు, ఒంటరి మహిళలు పింఛన్ల కోసం ఈ నెల 31వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని మంత్రి సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందిస్తామని మంత్రి అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ దివాకర మాట్లాడుతూ,జిల్లాలో 110 గ్రామ పంచాయతీ నూతన భవనాలు మంజూరై వివిధ దశల్లో ఉన్నాయన్నారు. అంగన్వాడీలకు నూతన భనవాల నిర్మాణం తుది దశలో ఉందన్నారు. వివో భవనాల నిర్మాణానికి 20 చోట్ల స్థల సమస్య ఉన్నట్లు, పరిష్కారానికి చర్యలు తీసుకుంటామనితెలిపారు. బాధ్యతగా వ్యవహరిస్తూ అభివృద్ధి పనుల పూర్తికి చర్యలు చేపట్టనున్నట్లు కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ఇ యుగంధర్ రావు, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, ఇఇ మహేష్ బాబు, ఖమ్మం ఆర్డీవో ఎన్. శ్రీనివాస్, ఏదులాపురం మునిసిపల్ చైర్ పర్సన్ పోకబత్తిని అనిత, కమీషనర్ శ్రీనివాస రెడ్డి, పల్లెగూడెం సర్పంచ్ చుండూరి సుజన కృష్ణ, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు అందించిన సంక్షేమ పథకాలను ఏది రద్దుచేసినా ప్రజా ప్రతిఘటన తప్పదు బి ఆర్ ఎస్

**.దుమ్ముగూడెం ఆగస్టు 19 మీ వార్త ప్రతినిధి:**
గత కెసిఆర్ ప్రభుత్వం పేద ప్రజల అభ్యున్నతి కోసం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను మరింత మెరుగ్గా ఇస్తామని అమలుచేయలేని వాగ్దానాలు ఇచ్చి ప్రజల ఓట్లతో గెలిచిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని ఖచ్చితంగా అమలు చేయాలని, కోరుతూ బి ఆర్ ఎస్ దుమ్ముగూడెం మండల కమిటీ ఆద్వర్యంలో మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేసి వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని డిప్యూటీ తహసీల్దార్ భరణి బాబు కి అందచేశారు. ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ పార్టీ డివిజన్ నాయకులు మానే. రామక్రిష్ణ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ "ఆరు గ్యారెంటీ లు,420 హామీలతో ప్రజల్ని మభ్యపెట్టి గెలిచిన కాంగ్రెస్ ప్రభుత్వం గెలిచిన తర్వాత పేదల సంక్షేమాన్ని గాలికి వదిలి వేయడమే కాక,గత ప్రభుత్వ పథకాలను ఒక్కొక్కటిగా రద్దు చేయడానికి ప్రయత్నిస్తోందని విమర్శించారు.



రైతుభీమా ప్రీమియం కట్టకుండా రైతు బీమాకు మంగళం పలకనుందని,మరోపక్క ఆడబిడ్డ వివాహానికి అండగా నిలిచేందుకు కెసిఆర్ ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలుచేసిన కళ్యాణ లక్ష్మి,షా పథకాలను తులం బంగారం పెంచి ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం కోర్టు ఆదేశాలు పేరుతో రద్దుచేయడానికి సిద్ధమైందని ఆవేదన వ్యక్తం చేశారు.గత ప్రభుత్వ పథకాలను ఇచ్చిన వాగ్దానాలు ప్రకారంగా ఖచ్చితంగా అమలు చేయాలని,లేకుంటే ప్రజల పక్షాన బి ఆర్ ఎస్. నిరంతరం పోరాడుతుందని,ప్రజల అభివృద్ధి,సంక్షేమాన్ని విస్మరిస్తే కాంగ్రెస్ ప్రభుత్వ పతనం కాయమన్నారు.ఏజెన్సీ లో తాలిపేరు ప్రాజెక్ట్ కాలువలను మరమ్మత్తులు చేపట్టకుండా వ్యవసాయాన్ని కూడా నిర్వీర్యం చేస్తోందని విమర్శించారు.ఈ కార్యక్రమంలో కన్వీనర్ కణితి రాముడు, కో కన్వీనర్ జాని పాషా, రేసు లక్ష్మి, మోతుకూరి రజిని,కొత్తూరు సీతారామారావు, అపకా వీరాజు, తునికి కామేశ్వరరావు, బొల్లి వెంకట్రావు, కాల్వ పూర్ణయ్య, దామెర్ల శ్రీనివాస్ రావు, ప్రజా పతినిధులు వాగే ఖాదర్ బాబు, గుండి రవి, మడకం జోగయ్య, నాయకులు తంతరపల్లి వెంకటేశ్వరావు, గోసంగి కిరణ్,లంక శివ, వాగే కృష్ణ, కుమారీకుంట సూర్య, పాయం, బాలకృష్ణ, వెంకటేష్, కాటిబోయిన వెంకటేశ్వర్లు, కొండ్రు, నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు..

# దివ్యాంగులకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుంది.

**దివ్యాంగులకు ఉచితంగా త్రీ వీలర్ (ట్రై మోటార్) సైకిళ్ళ పంపిణీ చేసిన మంత్రి.**



**ఖమ్మం కూసుమంచి ఆగస్టు 19 మీ వార్త ప్రతినిధి:** దివ్యాంగుల సంక్షేమానికి, వారి ఆర్థిక, సామాజిక వికాసానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. అర్హులైన దివ్యాంగులకు ప్రభుత్వం తరఫున వంద శాతం సబ్సిడీపై సమకూర్చిన త్రీ వీలర్ (ట్రై మోటార్) సైకిళ్ళను బుధవారం కూసుమంచి క్యాంపు కార్యాలయం వద్ద పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, దివ్యాంగులు ఎవరిపైనా ఆధారపడకుండా, తమ స్వశక్తితో జీవించేందుకు అవసరమైన సహాయ ఉపకరణాలను ప్రభుత్వం అందిస్తోందని అన్నారు. రవాణా సౌకర్యం సులభతరం కావడానికి ఈ ట్రై మోటార్ సైకిళ్లు ఎంతో తోడ్పడతాయని అన్నారు. దివ్యాంగత్వాన్ని వైకల్యంగా భావించకుండా, బలమైన ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు. సరైన పట్టుదల ఉంటే జీవితంలో సాధించలేనిది ఏదీ లేదని, దివ్యాంగులు సమాజంలో స్వయం సమృద్ధి సాధించి ఉన్నత స్థాయికి ఎదగాలని మంత్రి ఆకాంక్షించారు. రాష్ట్రంలో అర్హత ఉన్న ప్రతి దివ్యాంగునికి ప్రభుత్వ పథకాలు, పింఛన్లు, ఇతర సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిణి ప్రమీల, ఖమ్మం ఆర్డీవో ఎన్. శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, దివ్యాంగ లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.
కామేపల్లి లో ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు.

# విశిష్ట సేవలు అందించిన సీనియర్ ఫోటోగ్రాఫర్లకు సన్మానం.



**కామేపల్లి ఆగస్టు 19 మీ వార్త ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర అసోసియే షన్ పిలుపు మేరకు కామేప ల్లి మండల ఫోటోగ్రాఫర్స్, వీడియోగ్రాఫర్స్ అసోసియే షన్ ఆధ్వర్యంలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుక లను కొత్త లింగాల లో బు ధవారం ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా అసోసియేషన్ జెండాను ఆవిష్కరించి వేడుకలను లాంఛనంగా ప్రారంభించా రు. ఈ కార్యక్రమం మండల ప్రెసిడెంట్ వరికొల్లు ఉపేందర్, సెక్రటరీ షేక్ జహీర్, ట్రెజరర్ వరికొల్లు నగేష్ ల నాయకత్వంలో వైభవంగా జరిగింది. సీనియర్ ఫోటోగ్రాఫర్లను ఘనంగా సన్మానించారు. సంఘం అభివృద్ధికి, ఫోటోగ్రఫీ రంగానికి సేవలుందించిన పలువురు సీనియర్ ఫోటోగ్రాఫర్లను, మహిళా ఫోటోగ్రాఫర్‌ను వేడుకల్లో భాగంగా శాలువాలు,జ్ఞాపికలతో ఘనంగా సన్మానించడం జరిగింది.సన్మానం పొందిన వారిలో సీనియర్ ఫోటోగ్రాఫర్లు శ్రీను (ముచ్చర్ల), రాఘువయ్ (పండితాపురం) హుస్సేన్ ( గోవింద్రాల ) కామా వెంకన్న (కామేపల్లి) బండి వెంకన్న (కామేపల్లి) షేక్ జహీరా బేగం (మహిళా ఫోటోగ్రాఫర్) లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి వరికోల్లు లక్ష్మీనారాయణ, గౌరవ అధ్యక్షులు రాయల రాఘువయ్యతో పాటు సభ్యులు గురుమూర్తి, శంకర్, జలీల్, రవీందర్, మహేందర్, ఆరిఫ్, కోటి, రవి, సాయి,మండల ఫోటోగ్రాఫర్లు, వీడియోగ్రాఫర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చెత్త సేకరించే పంచాయతీ ట్రాక్టర్లకు చెత్త డబ్బాలు.




**దమ్మపేట ఆగస్టు 18 మీ వార్త ఆర్ సి వనమాల శ్రీనివాసరావు:**
గ్రామ పంచాయతీలో చెత్త సేకరణకు తడి, పొడి చెత్తతో పాటు శానిటరీ చెత్త, హానికర చెత్తను సైతం విధిగా సేకరించాలని ఉద్దేశ్యంతో బుధవారం దమ్మపేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో చెత్త సేకరణ బుట్టలను, హ్యాండ్ గ్లౌజులను సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, కార్యదర్శి బండి అనంత్ కుమార్, ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, దారా రాము, రూపా రాంబాబు, బత్తుల సాయి, ఉయ్యాల లక్ష్మీనారాయణ, చాట్ల శ్రీనివాసరావు, దాసరోజు సరిత, బద్దె వెంకటలీల, పసుమర్తి కుసుమాంబ, పూనెం పోలమ్మ, చిన్నశెట్టి నాగలక్ష్మి ముక్తేశ్వరరావు తదితరులతో కలిసి పారిశుధ్య సిబ్బందికి అందజేసి చెత్త సేకరణపై అవగాహన కల్పించి గ్రామస్తులకు సైతం అవగాహన కల్పించాలి అని కోరారు. తడి చెత్తతో సేంద్రియ ఎరువు, పొడి చెత్తను రీసైక్లింగ్‌కు పంపి, శానిటరీ చెత్త, హానికర చెత్తను ప్రభుత్వ ఆదేశిత సంస్థలు సేకరించనున్నాయి అన్నారు. పంచాయతీ ట్రాక్టర్ లో చెత్తను సేకరించే సిబ్బందికి క్రింది తెలిపిన విధంగా చెత్తను వేరుగా చేసి గ్రామస్తులు అందించి పర్యావరణాన్ని కాపాడుకోవడానికి సహకరించాలి అన్నారు.
తడి చెత్త : ఆహార వ్యర్థాలు, కుళ్లిన కూరగాయలు, పండ్ల తొక్కలు.
పొడి చెత్త: షాస్టిక్, కాగితం, అట్ట ముక్కలు, ఇనుము, గాజు.
శానిటరీ చెత్త : డైపర్లు, శానిటరీ ప్యాడ్లు, న్యాప్కిన్స్.
హానికర చెత్త : మెడికల్ వ్యర్థాలు, పాడైన ఎలక్ట్రానిక్ వసువులు. పెయింటింగ్ డబ్బాలు.

# త్రీ వీల్లర్ మోటర్ సైకిళ్లను పంపిణీ చేసిన :మంత్రి పొంగులేటి శ్రీనన్న.





**- మంత్రి పొంగులేటి శ్రీనన్నకు కృతజ్ఞతలు.**

**నేలకొండపల్లి ఆగస్టు 19 మీ వార్త ఆర్ సి:** నేలకొండపల్లి మండలం కొత్త కొత్తూరు గ్రామానికి చెందిన అనుగోజు అరుణ కుమారికి ఈ రోజు కూసుమంచి మంత్రి క్యాంప్ కార్యాలయం నందు పేదలపెన్నిధి తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణం సమాచార శాఖల మంత్రివర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి త్రీ వీల్లర్ మోటర్ సైకిల్ ను పంపిణీ చేసారు. ఈ సందర్బంగా అరుణ మాట్లాడు మంత్రివర్యులు పొంగులేటి శ్రీనాన్నకు కృతజ్ఞతలు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, సర్పంచ్ మాలోత్ కళావతి, ఉపసర్పంచ్ వల్లాల రాధాకృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాలోత్ అయోధ్య రామయ్య, చావా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# సాతానిగూడెం డబుల్ బెడ్ రూమ్ కాలనీలో పారిశుద్ధ్య పనులు.

**కామేపల్లి ఆగస్టు 19 మీ వార్త ప్రతినిధి:**
కామేపల్లి మండలం సాతానిగూడెం డబుల్ బెడ్ రూమ్ ల కాలనీలో బుధవారం పారిశుధ్య పను లను నిర్వహించారు.సర్పంచ్ రెడ్యా, పంచాయతీ కార్యదర్శి సిహెచ్ లావణ్య ల ఆధ్వర్యంలో పంచాయతీ సిబ్బంది పారిశుద్ధ్య పనులను నిర్వహిం చారు. సైడ్ డ్రైనేజీ లో ఉన్న నీటిని, చెత్తా,చెదారాన్ని తొలగించారు. పరిసరాలను పరిశుభ్రపరి చారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల ని,నీరు నిల్వ ఉండకుండా తగిన జాగ్రత్తలు తీ సుకోవాలని కాలనీవాసులను ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమం లో అంబేద్కర్ యువసేన జిల్లా అధ్యక్షుడు పగిడిపల్లి సతీష్,మల్టీపర్పస్ వర్కర్లు, స్థానికులు,కాలనీ వాసులు పాల్గొన్నారు.



# పాము కాటుకు గురైన మహిళ..

**దుమ్ముగూడెం ఆగస్టు 19 మీ వార్త ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం మండలం బండారు గూడెం గ్రామానికి చెందిన కుంజా సీతమ్మ వయసు 50 ఈమె కూలీ పనులు నిమిత్తం పాత మారేడుబాకు చెందిన ఓ వ్యవసాయ రైతుకు నాట్లు వేయటం కొరకు కూలీగా వెళ్ళింది, నారు కట్టలు కట్టే సమయంలో ఓ గుర్తు తెలియని పాము బురద నీటిలో ఆమె కుడి కాలు భాగంలో కాటు వేయడంతో హుటా హుటిన ఆ రైతు ఆమెను దగ్గరలో ఉన్న నరసాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకురాగా వెంటనే అక్కడి వైద్యులు డాక్టర్ పావని రెడ్డి స్పందించి యాంటీ స్నేక్ వీనం (ఊూ౦) అందించి ప్రథమ చికిత్స అనంతరం 108 వాహనం ద్వారా మెరుగైన వైద్యం కొరకు భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించారు.



## మృతి చెందిన షేక్ లాల్ బాబు కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన మద్దులపల్లి సర్పంచ్ పడిగ నాగమణి.



**కామేపల్లి ఆగస్టు 19 మీ వార్త ప్రతినిధి:** కామేపల్లి మండలం మద్దులపల్లి గ్రామంలో ఇటీవల కరెంట్ షాక్ కు గురై చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందిన షేక్ లాల్ బాబు (40) కుటుంబానికి సర్పంచ్ పడిగ నాగమణి, ఉపసర్పంచి గడ్డం వెంకటేశ్వర్లు బుధవారం రూ.5వేలు ఆర్థిక సాయంగా అందజేశారు. లాల్ బాబు మృతదేహంపై పూలమాలవేసి నివాళు లర్పించారు. లాల్ బాబు మృతి తీరని లోటు అ ని,వారి సేవలు మరువలేనివని పేర్కొన్నారు.కుటుంబ సభ్యులను పరామర్శించి మనో ధైర్యం కల్పించారు. అధైర్య పడవద్దు అని అండగా ఉం టామని అన్నారు. లాల్ బాబు అంత్యక్రియల ని మిత్తం ఆర్థిక సాయం అందజేసిన ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు సామా మోహనరెడ్డి,కట్రాల రాంబాబు,నల్లమోతు వెం కన్న, బిఆర్ఎస్ శ్రేణులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## 187వ ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు.



**సత్తుపల్లి ఆగస్టు 19 మీ వార్త టౌన్ రిపోర్టర్:** హరివిల్లు కలర్ ల్యాబ్ నందు ఫోటోగ్రఫీ జండా ఆవిష్కరణ చేసి కేక్ కటింగ్ చేసినారు ఈ కార్యక్రమాన్ని స్థానిక హరివిల్లు కలర్ ల్యాబ్ నందు మండల అధ్యక్షుడు పాషా ఆధ్వర్యంలో గౌరవ జిల్లా సెక్రెటరీ కనకారావు సహకారంతో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి హరివిల్లు ల్యాబ్ అధినేత దాసరి సత్యనారాయణ బ్రదర్స్ సుమాంజలి స్టూడియో రాము సహాయ సహకారాలు అందించారు ఈ కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్లు సెక్రెటరీ రాంబాబు కోశాధికారి మూర్తి మరియు కల్కి వెంకటేశ్వరరావు జ్యోతి స్టూడియో కోటేశ్వరావు హరీష్ సతీష్ రెడ్డి అమీర్ భాష విజయ్ మారేష్ రంజిత్ వేణు నరసింహారావు మధు అబ్దుల్లా ఫోటో గ్రఫీ మిత్రులు పాల్గొన్నారు.

## కోరుకొండ కుటుంబం ఆధ్వర్యంలో లక్ష గాజుల నోము పంచ కైలాస అభిషేకం.



**సత్తుపల్లి, ఆగస్టు 19 మీ వార్త అర్ సి:** సత్తుపల్లి పట్టణంలోని కిరాణా మర్చంట్‌లో కోరుకొండ జ్వాలా నరసింహారావు, భాస్కరలక్ష్మి కుటుంబం ఆధ్వర్యంలో లక్ష గాజుల నోము, పంచ కైలాస అభిషేక కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో మహిళలు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పంచ కైలాసాల విశిష్టతను నిర్వాహకులు వివరించారు. పంచ కైలాసాలుగా కైలాస మానస సరోవరం, ఆది కైలాసం, శ్రీఖండ మహాదేవ్ కైలాసం, కిన్నౌర్ కైలాసం, మణిమహేష్ కైలాసం ప్రసిద్ధి చెందాయి. వీటిని పరమశివుని పవిత్ర క్షేత్రాలుగా భక్తులు విశ్వసిస్తారని, టిబెట్‌లోని కైలాస మానస సరోవరం శివభక్తులకు అత్యంత పవిత్రమైన క్షేత్రంగా, ఉత్తరాఖండ్‌లోని ఆది కైలాసం చిన్న కైలాసంగా ప్రసిద్ధి చెందాయి.
హిమాచల్‌ప్రదేశ్‌లోని శ్రీఖండ మహాదేవ్, కిన్నౌర్ కైలాసం, మణిమహేష్ కైలాసాలు కూడా శివభక్తుల ఆధ్యాత్మిక విశ్వాసాలకు ప్రతీకలుగా నిలుస్తున్నాయి అని వారు తెలియచేశారు. మాకు పంచ కైలాసాలు దర్శనం చేసుకునే భాగ్యం కలిగినందుకు మేము ఎంతో ధన్యులమని తెలియజేశారు..
కార్యక్రమాన్ని విజయవంతం చేసిన భక్తులు, మహిళలు, సహకరించిన ప్రతి ఒక్కరికీ కోరుకొండ జ్వాలా నరసింహారావు, భాస్కరలక్ష్మి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## మండలంలో శాంతియుతంగా జరిగిన ఏజెన్సీ బంద్.






**కారేపల్లి ఆగస్టు 19 మీ వార్త ప్రతినిధి:** ఆదివాసి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త ఏజెన్సీ బంద్ లో భాగంగా బుధవారం మండల కేంద్రంలో జరిగే ఏజెన్సీ బందును విజయవంతం అయిందని తుడుం దెబ్బ నాయకులు అన్నారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూఏజెన్సీ ప్రాంత ఉద్యోగాలలో జరిగిన అన్యాయం గురించి ప్రభుత్వం స్పందించకపోవడం చాలా దారుణం అని అన్నారు. 29 శాఖలలో జీవో 3 తో సహా షెడ్యూల్ ప్రాంత ఉద్యోగాలన్నీ కలిపి ప్రత్యేక చట్టం చేయాలి .కానిస్టేబుల్ ఉద్యోగాలలో 109 జీవో ప్రకారం 75 % వాట మాది మాకు ఇవ్వాలి అని డిమాండ్ చేశారు.ఏజెన్సీ డీఎస్సీ నిర్వహించాలని ఐటీడీఏ ల ద్వార ఏజెన్సీ ఉద్యోగాల భర్తీ చేయడంతో పాటు1/70 మరింత పకడ్ బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి కల్తి రాంప్రసాద్, ఖమ్మం జిల్లా అధ్యక్షులు బచ్చల వెంకటేశ్వర్లు, వట్టం నాగేశ్వరావు ఆదివాసి సంక్షేమ పరిషత్ ఖమ్మం జిల్లా , కార్యదర్శి ఎదలపల్లి శ్రీనివాస్-శాఖ కార్యదర్శి, పునేం శివరాం ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్,కార్యదర్శి ఈసాల రాంబాబు , ఈసం భాస్కర్ , జబ్బ శివరాం , ఆదివాసి యువత తదితరులు పాల్గొన్నారు.
.

# పీడీఎస్ బియ్యాన్ని బ్లాక్ మార్కెటింగ్‌కు పాల్పడుతున్న వ్యక్తిపై పీడీ యాక్ట్.

**సత్తుపల్లి ఆగస్టు 19 మీ వార్త అర్ సి:** పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా కొనుగోలు చేసి నిల్వ చేయడం, అంతర్రాష్ట్రాలకు తరలించి బ్లాక్ మార్కెట్‌లో విక్రయిస్తూ అక్రమంగా ఆర్థిక లాభాలు ఆర్జిస్తున్న కాజా రామారావు,జయంతి రామారావుపై పీడీ యాక్ట్‌ను అమలు చేసినట్లు ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు.ఎన్టీఆర్ జిల్లా, వీరులపాడు మండలం, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన నిందితుడు కాజా రామారావు రేషన్ డీలర్లు, వారి ఏజెంట్ల ద్వారా కార్డుదారులకు అందాల్సిన సబ్సిడీ పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా సేకరించేలా లబ్ధిదారుల బయోమెట్రిక్ వేలిముద్రలను దుర్వినియోగం చేసి బియ్యాన్ని అక్రమంగా కొనుగోలు చేయిస్తున్నట్లు తెలిపారు. 2026 ఏప్రిల్ 28 నుంచి మే 26 వరకు ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల పరిధిలోని కల్లూరు, తల్లాడ, ఎర్రుపాలెం, చంద్రుగొండ పోలీస్ స్టేషన్లలో నిందితుడిపై పీడీఎస్ బియ్యం అక్రమ కొనుగోలు సంబంధించి మొత్తం ఐదు కేసులు నమోదయ్యాయని పేర్కొన్నారు. ఈ కేసుల్లో భారతీయ న్యాయ సంహిత ( బి ఎన్ ఎస్ ), ఎసెన్షియల్ కమాడిటీస్ యాక్ట్ ( ఈ సి ఏ ), తెలంగాణ పీడీఎస్ కంట్రోల్ ఆర్డర్స్‌కు సంబంధించిన వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. గతంలోనూ ఇదే తరహా కేసులు నిందితుడిపై 2024లో కూడా ఖమ్మం జిల్లాలోని తల్లాడ, కల్లూరు పోలీస్ స్టేషన్ల పరిధిలో పీడీఎస్ బియ్యం అక్రమ వ్యాపారానికి సంబంధించి మరో రెండు కేసులు నమోదయ్యాయని, అయినప్పటికీ తన అక్రమ కార్యకలాపాలను మార్చుకోకుండా కొనసాగించినట్లు తెలిపారు.ఇలాంటి కార్యకలాపాల ద్వారా సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన పేదలకు ఉద్దేశించిన ఆహార భద్రత వ్యవస్థకు తీవ్ర విఘాతం కలుగుతోందని, సమాజానికి అవసరమైన నిత్యావసర వస్తువుల సరఫరా వ్యవస్థను కూడా ప్రతికూలంగా ప్రభావితం చేస్తున్నట్లు పేర్కొన్నారు. నిందితుడిపై గతంలో పలుమార్లు కేసులు నమోదు కావడంతో పాటు, బి ఎన్ ఎస్ ఎస్, సెక్షన్ 35(3) కింద నోటీసులు జారీ చేసినప్పటికీ తన ప్రవర్తనలో ఎలాంటి మార్పు రాలేదని, ఈ నేపథ్యంలో పీడీ యాక్ట్ అమలు చేసి సత్తుపల్లి రూరల్ సిఐ ముత్తులింగం కాజా రామారావును బుధవారం అదుపులోకి తీసుకోని హైదరాబాద్‌లోని చంచల్‌గూడ సెంట్రల్ జైలు తరలించడం



జరిగింది.ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పేదలకు అందాల్సిన బియ్యాన్ని అక్రమంగా కొనుగోలు చేయడం, నిల్వ చేయడం, బ్లాక్ మార్కెట్‌కు తరలించడం వంటి కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు కొనసాగుతాయని ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ స్పష్టం చేశారు.

## విశ్వశాంతిలో ఉచిత కంటి పరీక్షలు.

**సత్తుపల్లి ఆగస్టు 19 మీ వార్త అర్ సి:** సత్తుపల్లిస్థానిక విశ్వశాంతి విద్యాలయంలో మంగళవారం విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. స్థానిక హీరా ఐ కేర్ సెంటర్ ఆధ్వర్యంలో కంటి వైద్య నిపుణులు డాక్టర్ హీరాలాల్ నేతృత్వంలో ఈ వైద్య పరీక్షలు జరిగాయి.ఈ సందర్భంగా సుమారు 40 మంది విద్యార్థులకు కంటి చూపులో లోపాలు ఉన్నట్లు వైద్యులు గుర్తించారు. కంటి ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు తీసుకోవాల్సిన ఆహారపు అలవాట్లు, పోషకాహారం, కంటి సంరక్షణపై విద్యార్థులకు వైద్యులు అవగాహన కల్పించారు.విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక




శ్రద్ధ చూపుతూ ఉచిత కంటి పరీక్షలు నిర్వహించడం అభినందనీయమని పాఠశాల నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో విశ్వశాంతి స్కూల్ నిర్వాహకులు పసుపులేటి నాగేశ్వరరావు, సత్యనారాయణ, ఉపాధ్యాయులు, హీరా ఐ కేర్ సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు.

## మద్దులపల్లి లో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు.

- మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు.

**కామేపల్లి ఆగస్టు 19 మీ వార్త ప్రతినిధి:** కామేపల్లి మండలం మద్దులపల్లి గ్రామంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను గురువారం ఉదయం 9:30 గంటలకు రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు బుధవారం తెలిపారు.ఈ వేడుకలలో జిల్లా, మండల, గ్రామ కాంగ్రెస్ నాయకులు,అనుబంధ సంఘాల అధ్యక్షులు,కార్యవర్గ సభ్యులు, కార్యకర్తలు,



అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# బాధితులకు భరోసా కల్పిస్తూ రాములన్న పర్యటన.

- ఫారెస్ట్ అధికారి నవీన్ దశదిన కర్మకు హాజరు.
- జమ్ము పార్థివదేహానికి నివాళులు.
- మాజీ ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్.

**కారేపల్లి ఆగస్టు 19 మీ వార్త ప్రతినిధి:** మండలంలో వైరా మాజీ శాసనసభ్యులు లావుడియా రాములు



నాయక్ పలు కుటుంబాలను బుధవారం పరామర్శించారు. వెంకటీయా తండా గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ జడ్పీటీసీ బానోత్ దేవుల నాయక్ కుమారుడు ఫారెస్ట్ అధికారి బానోత్ నవీన్ దశదిన కర్మకు హాజరై వారి చిత్ర పటానికి పూలతో నివాళు లర్పించారు. అంతకు ముందు అనంతరం తండా గ్రామానికి చెందిన మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వాంకుడోత్ నరేష్ పెద్దమ్మ వాంకు డోత్ జమ్మూ పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళు లార్పించారు. ఈకార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, మాజీ రైతుబంధు కన్వీనర్ హన్మకొండ రమేష్, మాజీ సంత చైర్మన్ అడ్డగోడా ఐలయ్య, సర్పంచ్లు అంగోత్ మత్రు, బానోత్ కుమార్ ప్రియాంక, మాజీ సర్పంచ్ లు భూక్య



రంగారావు, బానోత్ రాందాస్, కుర్సం సత్యనారాయణ, బానోత్ రాందాస్ సంధ్య, వాంకుడోత్ కృష్ణ, మాజీ ఎంపీటీసీ మూడ్ మోహన్ జ్యోతి, మాజీ ప్రధాన కార్యదర్శి అజ్మీర వీరన్న, నాయకులు బత్తుల శ్రీనివాస్, అడపా పుల్లారావు, కోటప్పారావు, బబ్బుల ఉపేందర్, భూక్య రాంకిషోర్, బానోత్ రాజేష్, బానోత్ కోటి, ధరవత్ వికాస్, వాంకుడోత్ సతీష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## కెమెరా కంటితో చరిత్రను భద్రపరిచే ఫోటోగ్రాఫర్లు: ఎంపీడీవో బి.పద్మ.

- కారెపల్లిలో ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం.

**కారేపల్లి ఆగస్టు 19 మీ వార్త ప్రతినిధి:** ఛాయాచిత్రం కేవలం ఓ క్షణాన్ని మాత్రమే కాదు.ఓ కాలాన్ని కళ్లముందు నిలుపుతుందనిఎంపీడీవో బి.పద్మ అన్నారు.ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని సింగరేణి మండల ఫోటో, వీడియోగ్రాఫర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బుధవారం కారేపల్లిలో వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఫోటోగ్రాఫర్లు భారీ ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు.అనంతరం గంగమ్మతల్లి ఆలయ సమీపంలోని సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీడీవో బి.పద్మ ముఖ్యఅతిథిగా పాల్గొని సంఘం జెండాను ఆవిష్కరించారు.ఫోటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగ్యుర్ చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన చేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో పద్మ మాట్లాడుతూ కుటుంబ వేడుకల నుంచి చారిత్రక



ఘట్టాల వరకు ప్రతి సందర్భానికి ఫోటోగ్రాఫర్ సాక్షిగా నిలుస్తారని పేర్కొన్నారు.కాలం మారినా ఛాయాచిత్రం ఆనాటి జ్ఞాపకాలను సజీవంగా ఉంచుతుందన్నారు. ఫోటోగ్రఫీ వృత్తి మాత్రమే కాదని.జ్ఞాపకాలను చరిత్రగా మలిచే కళ అని తెలిపారు.మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా ఆధునిక పరికరాలు, కొత్త విధానాలపై ఫోటోగ్రాఫర్లు అవగాహన పెంచుకోవాలని సూచించారు.కారేపల్లి సర్పంచ్ మేదరి టోనీ



ఫోటోగ్రాఫర్లు, వీడియోగ్రాఫర్లకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఫోటోగ్రఫీ రంగంలో సేవలందిస్తున్న పలువురిని సన్మానించారు. సంఘం అధ్యక్షుడు పిచ్చయ్య, కార్యదర్శి ప్రసాద్, కోశాధికారి రెడ్డితో పాటు ఆదినారాయణ, ప్రేమ్‌కుమార్, అనిల్, భావసింగ్, పాపారావు, భగవాన్, అన్వర్, చంటి, వినోద్, వెంకటేశ్వర్లు, జ్యోతిబసు, కన్ని, వరప్రసాద్, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మురళి నాయక్

**మహబూబాబాద్:** ప్రభుత్వ బాలికల పాఠశాలలో విద్యార్థినుల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వెన్నెల తల్లి పిల్లల ఆసుపత్రి డా. జ్యోత్స్న రెడ్డి గారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వైద్య శిబిరానికి మహబూబాబాద్ ఎమ్మెల్యే డా. భూక్యా మురళి నాయక్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మురళి నాయక్ మాట్లాడుతూ విద్యార్థినులు ఆరోగ్యంగా ఉంటేనే విద్యలో రాణించగలరని అన్నారు. పాఠశాల స్థాయిలోనే విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం అభినందనీయ మన్నారు. ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి విద్యార్థినులకు వైద్య పరీక్షలు, ఆరోగ్య సూచనలు అందిస్తున్న డా. జ్యోత్స్న రెడ్డి మరియు వెన్నెల తల్లి పిల్లల ఆసుపత్రి యాజమాన్యాన్ని ఎమ్మెల్యే అభినందించారు.విద్యార్థినులు తమ ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా అవసరమైనప్పుడు వైద్యులను సంప్రదించాలని సూచించారు. ఆరోగ్యంపై అవగాహన పెంపొందించేందుకు ఇలాంటి వైద్య శిబిరాలు మరిన్ని నిర్వహిం చాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారి వెంట మహబూబాబాద్ మున్సిపల్ చైర్మన్ గూగులోత్ జ్యోతి రమేష్,స్థానిక వార్డు కౌన్సిలర్ బోడ రవి, కౌన్సిలర్ లు బోళ్ల రాజు, చిధిరల అరుణ జ్ఞానేశ్వర్ ,పాఠశాల ఉపాధ్యాయులు, జిల్లా నాయకులు, పట్టణ నాయకులు కార్యకర్తలు,వైద్య సిబ్బంది, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.




63 రియల్ ఎస్టేట్ బ్రోకర్‌లా మారిన రేవంత్ రెడ్డి..

# కళాకారుడికి కలం చేయూత.

**- ప్రజా గాయకుడు నాగేంద్రకు అండగా నిలిచిన విలేఖరి బోడ అశోక్.**

**- ఫోటోగ్రాఫిక్ పరికరాల వితరణ..**

**కారేపల్లి: ఆగస్టు 19 మీ వార్త ప్రతినిధి:**

ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రజా గాయకుడు నాగేంద్రబాబుకు దిశ పత్రిక విలేఖరి బోడ అశోక్ నాయక్ అండగా నిలిచి ఫోటోగ్రఫీ పరికరాలను వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా కారేపల్లి ప్రెస్ క్లబ్ జర్నలిస్టులు నాగేంద్రబాబును అభినందించి ఘనంగా సన్మానించారు.సీనియర్ జర్నలిస్టులు వార్త వెంకటేశ్వర్లు,సాక్షి పాలిక శ్రీనివాస్ చేతుల మీదుగా నాగేంద్రబాబుకు పరికరాలను అందజేసి శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫోటోగ్రఫీ ఒక దృశ్యాన్ని బంధించడంతో పాటు కాలాన్ని, చరిత్రను, మన జ్ఞాపకాలను భద్రపరిచే శక్తివంతమైన కళ అని అన్నారు.ఒక్క చిత్రం ఎన్నో మాటలు చెప్పగలదని, సమాజంలో చోటుచేసుకునే అనేక కీలక ఘటనలకు ఫోటో శాశ్వత సాక్ష్యంగా నిలుస్తుందని అన్నారు.ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని గాయకుడు నాగేంద్ర తన పాటల రచన, సంగీత సాధనకు వినియోగించుకునేందుకు అవసరమైన లైటింగ్ స్టాండ్,మౌత్ సంబంధిత పరికరాలను కారేపల్లి దిశ విలేకరి బోడ అశోక్ నాయక్ అందజేయడం అభినందనీయం అని అన్నారు.కళాకారుడి ప్రతిభకు ప్రోత్సాహం లభిస్తే..సమాజం అందించే సహకారం అనేది అతని కళా ప్రయాణానికి గొప్ప బలమవుతుందనే సందేశాన్ని ఇవ్వడం జరిగింది అని అన్నారు. ఫోటోగ్రఫీ, జర్నలిజం, సంగీతం, సాహిత్య రంగాల మధ్య ఉన్న ఆత్మీయ అనుబంధానికి ఈ వేడుక ప్రతీకగా నిలిచింది.ఈ కార్యక్రమంలో మనం విలేకరి గుగులోత్ శివ, విజన్ ఆంధ్ర విలేకరి జంగా నరేష్, నవభూమి విలేకరి కేతిమళ్ల సురేష్, పొలిటికల్ ఎనలిస్ట్ మల్లేష్ యాదవ్, ఇరానీ కేఫ్ నిర్వాహకులు నరేష్, పూర్ణ చందర్ తదితరులు పాల్గొన్నారు.



# మోడల్ సోలార్ గ్రామంగా చెరువుమాధారం.

**- రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.**

**- చెరువుమాధారంలో గృహాలకు 2 కిలోవాట్ల సోలార్ ప్యానెల్లను ప్రారంభించిన మంత్రి.**

**ఖమ్మం ఆగస్టు 19 మీ వార్త ప్రతినిధి:**

జిల్లాలో గ్రీన్ ఎనర్జీని ప్రోత్సహించడంతో పాటు, పేద కుటుంబాల విద్యుత్ అవసరాలను మరింత సమర్థవంతంగా తీర్చే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన మోడల్ సోలార్ గ్రామాల కార్యక్రమంలో భాగంగా నేలకొండపల్లి మండలం చెరువుమాధారం గ్రామాన్ని పైలట్ గ్రామంగా అభివృద్ధి చేస్తున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. చెరువుమాధారం గ్రామంలో గృహాలకు ఏర్పాటు చేసిన 2 కిలోవాట్ల సామర్థ్యం కలిగిన రూఫ్‌టాప్ సోలార్ ప్యానెల్లను జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్‌తో కలిసి మంత్రి ప్రారంభించారు. గ్రామంలో ఏర్పాటు చేసిన సౌర విద్యుత్ వ్యవస్థను పరిశీలించి, లబ్ధిదారులతో మంత్రి మాట్లాడారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం పేదల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. పేదింటి ఆడబిడ్డలకు నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించాలన్న హామీ మేరకు గృహజ్యోతి పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఉచిత విద్యుత్ అందిస్తున్నామని మంత్రి తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉచిత విద్యుత్ పథకంతో ప్రత్యేక అనుబంధం ఉందని, రైతులకు ఉచిత విద్యుత్ అందించిన ఘనత కూడా కాంగ్రెస్ ప్రభుత్వానిదేనన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజల సంక్షేమం, రైతుల సంక్షేమం, మహిళల సంక్షేమం, యువతకు ఉపాధి అవకాశాల కల్పనకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు. చెరువుమాధారం గ్రామాన్ని మోడల్ సోలార్ గ్రామంగా ఎంపిక చేసి జిల్లాలోని ప్రతి నియోజకవర్గం నుంచి ఒక గ్రామాన్ని పైలట్ ప్రాజెక్టు క్రింద సోలార్ గ్రామంగా అభివృద్ధి చేస్తున్నామని మంత్రి తెలిపారు. గ్రామంలోని అర్హత కలిగిన గృహాలకు 2 కిలోవాట్ల సామర్థ్యంతో సోలార్ ప్యానెల్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఒక్కో కుటుంబం సాధారణంగా నెలకు 140 నుంచి 150 యూనిట్ల వరకు విద్యుత్ వినియోగిస్తే, సోలార్ వ్యవస్థ ద్వారా సుమారు 250 నుంచి 270 యూనిట్ల వరకు విద్యుత్ ఉత్పత్తి అయ్యే అవకాశం ఉంటుందని తెలిపారు. కుటుంబం వినియోగించిన తర్వాత మిగిలిన విద్యుత్‌ను గ్రిడ్‌కు అనుసంధానం చేసి, నిబంధనల ప్రకారం మిగులు విద్యుత్‌కు సంబంధించిన మొత్తాన్ని లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేసే విధంగా ఈ పైలట్ ప్రాజెక్టును అమలు చేస్తున్నామని వివరించారు. గృహాలకే పరిమితం కాకుండా రైతుల వ్యవసాయ మోటార్లకు కూడా సౌర విద్యుత్ అందించే దిశగా చెరువుమాధారాన్ని పైలట్ గ్రామంగా ఎంపిక చేశామని మంత్రి తెలిపారు. 10 హెచ్పి సామర్థ్యం కలిగిన వ్యవసాయ మోటార్లకు సోలార్ విద్యుత్ అందించేలా చర్యలు చేపడుతున్నామని చెప్పారు.గృహాలకు సౌర విద్యుత్, రైతుల వ్యవసాయ మోటార్లకు సౌర విద్యుత్ అందించడం ద్వారా చెరువుమాధారం గ్రామాన్ని సమగ్ర మోడల్ సోలార్ గ్రామంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. సోలార్ ప్రాజెక్టుకు దశలవారీగా భారీగా నిధులు వెచ్చిస్తున్నామని, భవిష్యత్తులో రాష్ట్రవ్యాప్తంగా గృహజ్యోతి పథకంతో పాటు రైతులకు కూడా సోలార్ విద్యుత్ అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి స్పష్టం చేశారు. పేదల సంక్షేమం, రైతుల మేలు, మహిళల అభ్యున్నతి, యువత భవిష్యత్తు కోసం ప్రజా ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోందని మంత్రి పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ చెరువుమాధారం గ్రామంలో మొత్తం 966 గృహజ్యోతి కనెక్షన్లు ఉన్నాయని, అందులో ప్రాథమికంగా 713 ఇళ్లను మోడల్ సోలార్ గ్రామం పథకం కింద ఎంపిక చేసినట్లు తెలిపారు. సోలార్ ప్యానెళ్ల ఏర్పాటుకు అవసరమైన రూఫ్‌టాప్, స్లాబ్ వంటి నిర్మాణ సదుపాయాలను పరిశీలించి ఇళ్లను ఎంపిక చేసినట్లు చెప్పారు. మిగిలిన ఇళ్లలో కూడా అవసరమైన ప్రత్యామ్నాయ నిర్మాణాలపై సాంకేతికంగా పరిశీలించి, సాధ్యమైన మేరకు అందరికీ సోలార్ విద్యుత్ సదుపాయం కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.ప్రతి ఇంటికి ఏర్పాటు చేసిన సోలార్ యూనిట్ ద్వారా సుమారు 250 నుంచి 270 యూనిట్ల వరకు విద్యుత్ ఉత్పత్తి అయ్యే అవకాశం ఉందని, గృహజ్యోతి కింద సాధారణంగా 200 యూనిట్లలోపు విద్యుత్ వినియోగం ఉండే కుటుంబాలకు వినియోగం అనంతరం మిగిలే విద్యుత్ గ్రిడ్‌కు చేరేలా వ్యవస్థను రూపొందించినట్లు కలెక్టర్ వివరించారు.లబ్ధిదారులు సోలార్ ప్యానెళ్లను సక్రమంగా నిర్వహించడం ఎంతో ముఖ్యమని కలెక్టర్ సూచించారు. ప్యానెళ్లపై దుమ్ము, ధూళి పేరుకుపోకుండా ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని, సూర్యరశ్మి సక్రమంగా పడేలా చూసుకోవాలని తెలిపారు. ప్యానెళ్లను శుభ్రం చేసేటప్పుడు కేవలం నీటిని ఉపయోగించాలని సూచించారు. సోలార్ వ్యవస్థల నిర్వహణ, సాంకేతిక అంశాలపై లబ్ధిదారులకు సంబంధిత అధికారులు అవగాహన కల్పిస్తారని, గ్రామంలో అవసరమైన సాంకేతిక సహాయం అందించేందుకు సిబ్బందిని అందుబాటులో ఉంచుతామని కలెక్టర్ తెలిపారు.సోలార్ కార్యక్రమం ద్వారా చెరువుమాధారం గ్రామం గ్రీన్ ఎనర్జీ వినియోగంలో రాష్ట్రానికి ఆదర్శంగా నిలిచేలా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ పేర్కొన్నారు.అనంతరం మంత్రి బుద్దారం గ్రామంలో రూ. 197 లక్షల వ్యయంతో బుద్దారం నుండి రాజారాంపేట వరకు, కొంగర గ్రామంలో రూ. 105 లక్షల వ్యయంతో కొంగర నుండి పాలేరు వాగు వరకు బిటి రోడ్డు నిర్మాణ పనులకు శంఖుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ ఎస్ఇ శ్రీనివాసా చారి, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, ఆర్ అండ్ బి ఎస్ ఇ యుగంధర్ రావు, ఖమ్మం ఆర్డీవో శ్రీనివాస్, నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సీతారాములు, మండల తహసీల్దార్ రాంప్రసాద్, ఎంపిడివో ఎర్రయ్య, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, గ్రామస్థులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.





# కళాశాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలి.

**- ప్రతిరోజు మెనూ సక్రమంగా అమలు చేయాలి.**

**- వంట చేసే సిబ్బంది పరిశుభ్రతను పాటించి వంటగదిని శుభ్రంగా ఉంచుకోవాలి.**

**- భద్రాచలం కలెక్టర్ మృనాల శ్రేష్ట.**

**భద్రాచలం ఆగస్టు 19 మన మీ వార్త:**

అధ్యాపకులు సమయపాలన పాటించి స్థానికంగా ఉండి విద్యార్థినిలకు చక్కటి విద్యాబోధనతో పాటు మెనూ ప్రకారం సమయానుకూలంగా ఆహారము వేడిగా ఉన్నప్పుడే అందించాలని భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల శ్రేష్ట సంబంధిత ప్రిన్సిపాల్ కు సూచించారు. బుధవారం భద్రాచలం పట్టణంలోని మదర్ తెరిసా ప్రాంగణంలో ఉన్న మహాత్మా జ్యోతిబా పూలే బీసీ సంక్షేమ కళాశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి కళాశాల తరగతి గదులు, డార్మెటరీ రూమ్, స్టోర్ రూమ్, డైనింగ్ హాల్, పరిసరాలు టాయిలెట్ రూమ్స్, వంటశాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కాసేపు లెక్చరర్ పాత్ర పోషించి వివిధ సబ్జెక్టులకు సంబంధించిన అంశాలను విద్యార్థినిలచేత అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో మారుమూల ఆదివాసి గిరిజన గ్రామాల నుండి వచ్చి చదువుకుంటున్నందున విద్యార్థినిలు చదువు పైనే దృష్టి సారించాలని, సెల్ ఫోన్లలో చాటింగ్ చేయడం మెసేజ్లు పంపడం వంటి అలవాట్లు చేసుకోవద్దని, మీ తల్లిదండ్రులు మీ మీద నమ్మకముతో హాస్టల్లో చేర్పించి బాగా చదివి ప్రయోజకులు అవుతారని అనుకుంటూ ఉంటారని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా బాగా చదివి అత్యుత్తమ మార్కులతో పాసై మీ తల్లిదండ్రులకు మరియు మీ గ్రామానికి మంచి పేరు తేవాలని అన్నారు. ఆడపిల్లల కళాశాల ఉన్నందున బయట వారు ఎవరు లోపలికి రాకుండా వాచ్మెన్ 24 గంటలు కాపలా ఉండేలా సంబంధిత వార్డెన్ ప్రిన్సిపాల్ చూసుకోవాలని, విద్యార్థినిలు ఎవరు కళాశాల విడిచిపెట్టి బయటకు వెళ్లకూడదని తీరిక దొరికినప్పుడల్లా చదువుపైనే దృష్టి పెట్టాలని అన్నారు. కళాశాలలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన మెనూ తప్పనిసరిగా పాటించాలని వర్షాకాలం నడుస్తున్నందున ప్రతిరోజు తాజా కూరగాయలతోటే వంట చేసి వేడిగా ఉన్నప్పుడే సమయానుకూలంగా విద్యార్థినిలకు ఆహారం వడ్డించాలని అన్నారు. పరిసరాలు అన్నీ పరిశుభ్రంగా ఉంచుకోవాలని చెత్తాచెదారం పిచ్చి మొక్కలు సైడ్ కాలువలలో పూడికలు తీయించి వర్షపు నీరు బయటకు వెళ్ళిపోయేలా చూడాలని నీరు నిల్వ ఉండటం వలన దోమలు ప్రబలి విద్యార్థినిలు అనారోగ్యానికి గురి అయ్యే అవకాశం ఉన్నందున ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని అలాగే ఏఎన్ఎం 24 గంటలు పిల్లలకు అందుబాటులో ఉండాలని అన్నారు. వర్షాకాలంలో విషపూరితమైన క్రిమి కీటకాలు సంచరించవచ్చని విద్యార్థినీలు ఎవరు రాత్రిపూట బయటికి రాకూడదని అన్నారు. కళాశాలలో మంచినీరు మిషన్ భగీరథకు సంబంధించిన సరఫరా ఉందని వర్షాకాలంలో కలుషితం కాకుండా చూస్తున్నామని ప్రిన్సిపాల్ సబ్ కలెక్టర్ దృష్టికి తీసుకురాగా వెంటనే ఆర్డబ్ల్యూఎస్ అధికారులకు ఫోన్ ద్వారా తెలియజేసి ఈ నీటిని ఎప్పటికప్పుడు పరీక్షలు చేయాలని ఆదేశాలు జారీ చేసి అవసరమైతే ఆర్ఓ ప్లాంట్ ఏర్పాటు చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, వార్డెన్ అధ్యాపకులు, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.





## నకిలీ బంగారంతో ఫైనాన్స్ సంస్థకు టోకరా.

**- ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసిన సిసియస్ పోలీసులు.**

**కారేపల్లి ఆగస్టు 19 మీ వార్త ప్రతినిధి:** నకిలీ బంగారు ఆభరణాలను తాకట్టు పెట్టి ఫైనాన్స్ సంస్థ నుంచి రుణాలు పొందుతూ మోసాలకు పాల్పడుతున్న ముఠాపై ఖమ్మం సీసీఎస్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు సిసియస్ ఇన్స్పెక్టర్ ఎస్. రాజ్‌కుమార్ గౌడ్ తెలిపారు.ముత్తూట్ ఫైనాన్స్ బ్రాంచ్ మేనేజర్ ఫిర్యాదు మేరకు సిసియస్ ఏసీపీ మహ్మద్ సర్వర్ పర్యవేక్షణలో విచారణ జరిపి ఈ కేసులో ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసి, వారి నుంచి 11 నకిలీ బంగారు ఉంగరాలు, మొత్తం 35.8 గ్రాముల బరువు, సుమారు రూ.4 లక్షల విలువైన ఆభరణాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. సీసీఎస్ ఇన్స్పెక్టర్ తెలిపిన వివరాల ప్రకారం.. నిందితులు నకిలీ బంగారు ఆభరణాలను సిద్ధం చేసుకుని వాటిని అసలైన బంగారంగా చూపిస్తూ నగరంలోని ముత్తూట్ గోల్డ్ లోన్ సంస్థల్లో తాకట్టు పెట్టి రుణాలు పొందిన్నట్లు దర్యాప్తులో వెల్లడైందన్నారు. ఈ వ్యవహారంలో ప్రధాన నిందితుడిగా ఇసంపల్లి సాయివంశీ (34) షేక్ మహబూబ్ (33), జూపల్లి రాము (35)లను అరెస్ట్ చేసినట్లు పేర్కొన్నారు. ఈ కేసులో కొక్కిరేణి సందీప్ (27), ముండాడ రామచందర్ (39) పరారీలో ఉన్నారని, వారి కోసం గాలింపు కొనసాగుతోందని తెలిపారు.కేసు దర్యాప్తులో చురుకుగా పనిచేసిన ఎస్ఐ వంశీ, హెడ్ కానిస్టేబుల్ ఓం ప్రకాశ్, కానిస్టేబుళ్లు శ్రీనివాస్, హరి, జానీ, నరసింహారావు, శ్రీధర్, సతీష్ తదితరులను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు.



## సర్పంచి చొరవతో విద్యుత్ సమస్య పరిష్కారం.

**- నూతన ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు.**

**- సంవత్సరాల నిరీక్షణకు తెర.**

**కారేపల్లి ఆగస్టు 19 మీ వార్త ప్రతినిధి:**

ఎన్నో సంవత్సరాలుగా విద్యుత్ సరఫరా లో తీవ్ర అంతరాయం కలుగుతున్న క్రమంలో ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయకపోవడంతో గ్రామస్తులు విద్యుత్ సరఫరా లో అంతరాయం కలుగుతుండడంతో నానా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. గతంలో గ్రామానికి విద్యుత్ సరఫరా చేసే ట్రాన్స్ఫార్మర్ కాలిపోవడంతో పాటు రెండు సంవత్సరాలుగా ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గ్రహించిన సర్పంచ్ నునావత్ కిరణ్ చొరవతో ఎట్టకేలకు సమస్య పరిష్కారమైంది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని గంగారం తండా గ్రామానికి విద్యుత్ సరఫరా జరిగే విద్యుత్ లైన్ యందు చుట్టూ చెట్ల కొమ్మలు అమ్ముకోవడం తో పాటు ట్రాన్స్ఫార్మర్ కాలిపోవడంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. అయితే గ్రామానికి సంబంధించి మరొక ట్రాన్స్ఫార్మర్ ద్వారా విద్యుత్ సరఫరా జరిగిన లో వోల్టేజ్ సమస్యతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పాలయ్యారు. గ్రామ సర్పంచ్ కిరణ్ నాయక్ విద్యుత్ అధికారులతో సంప్రదించి బుధవారం గతంలో ఉన్న విద్యుత్తు లైను చెట్లు కొమ్మలు విద్యుత్ సరఫరాకు అడ్డంగా లేకుండా చేయడంతో పాటు నూతన విద్యుత్తు ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయడంతో గ్రామానికి నిరాటంకంగా విద్యుత్ సరఫరా జరుగుతుంది. విద్యుత్ సమస్యను పరిష్కరించిన సర్పంచ్ పాలకవర్గానికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.



## నిరుద్యోగ సమస్యలపై మహాధర్నానుజయప్రదం చేయాలి.

**సత్తుపల్లి ఆగస్టు 19 మీ వార్త అర్ సి:**

రాష్ట్రంలో పెరుగుతున్న నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలని, ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ రేపు ఖమ్మం కలెక్టరేట్ వద్ద నిర్వహించనున్న మహాధర్నాను జయప్రదం చేయాలని నిరుద్యోగ కొలికపోగు సర్వేశ్వరరావు సిపిఎం పార్టీ సత్తుపల్లి పట్టణ కార్యదర్శి యువతకు పిలుపునిచ్చారు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, ఉద్యోగ నోటిఫికేషన్లు క్రమం తప్పకుండా విడుదల చేయాలని, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగాల కోసం ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్న యువత సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు.నిరుద్యోగ యువత పెద్ద సంఖ్యలో మహాధర్నాకు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.



## ప్రజావాణిలో ఫిర్యాదుతో ఊట్కూర్ లెనిన్ నగర్ లో లోవోల్టేజి సమస్య పరిష్కారం.

**- ట్రాన్స్ కో అధికారులు, సిబ్బందికి గ్రామస్తుల కృతజ్ఞతలు.**

**కామేపల్లి ఆగస్టు 19 మీ వార్త ప్రతినిధి:**

కామేపల్లి మండలం ఊట్కూరు గ్రామం లోని లెనిన్ నగర్ లో నెలకొన్న విద్యుత్ లో వోల్టేజి సమస్యను బుధవారం ట్రాన్స్ కో అధికారులు, సిబ్బంది పరిష్కరించారు. కామేపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారంఎంపీడీవో ధరావత్ సోంలాల్, తాసిల్దార్ కె.వి శ్రీనివాసరావు, ఎంపీ ఓ వి వి ఎస్ శాస్త్రి అధ్యక్ష తన నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో లెనిన్ నగర్ లో లోవోల్టేజి సమస్యను పరిష్కరించాలని ఆ కాలనీకి చెందిన షేక్ సలీం లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. దీంతో ఎంపీడీవో ఆదేశాల మేరకు కొత్త లింగాల ఏఈ ఎన్.శ్రీని వాసులు, ఊట్కూరు సబ్ స్టేషన్ కి చెందిన లైన్ ఇన్స్పెక్టర్ సుధా శ్రీనివాస్, లైన్మెన్ ముడిక శ్రీనివాస్, అసిస్టెంట్ లైన్మెన్ బి.నాగేశ్వరరావు, జూనియర్ లైన్మెన్ నాగరాజు సిబ్బంది స్పందించి ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేసి విద్యుత్ లో వోల్టేజ్ సమస్యను పరిష్కరించారు.దీంతో ఆ కాలనీవాసులు, విద్యుత్ వినియోగదారులు మండల అధికారులకు, ముఖ్యంగా ట్రాన్స్ కో అధికారులకు, సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.లో వో ల్టేజ్ సమస్య తొలిగిపోవటంతో కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు.సమస్యను ప్రజావాణిలో విన్నవించి పరిష్కరింప జేసినందుకు గ్రామ పెద్దలు షేక్ సలీం కూడా వారు కృతజ్ఞతలు తెలిపారు.






